


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 05-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 149 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## వెలగపూడి ఆగడాలు ఇక చెల్లనివ్వం

### రంగా హత్యకేసులో ప్రధాన నిందితుడు వెలగపూడి

### వంశీకృష్ణశ్రీనివాస్‌ను గెలిపించాలని 21వ వార్డులో ప్రచారం





విశాఖపట్నం : హత్యా రాజకీయాలు చేయడంలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ సిద్ధహస్తుడని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఫైరయ్యారు. వంగవీటి రంగా హత్య కేసుతో సంబంధాలు ఉన్నవెలగపూడి.. అవినీతి తిమింగళమని ఆరోపించారు. ఎమ్మెల్యే వెలగపూడి, టీడీపీ అభ్యర్థి అమరేంద్ర ఇద్దరూ పూజకు పనికిరాని పువ్వులని ఎద్దేవా చేశారు. స్వతంత్ర అభ్యర్థి గౌస్ పవిత్రమైన మసీదును రాజకీయాలకు వాడుతున్నారని విమర్శించారు. గౌస్ తన అల్లుడు సహకారంతో బీహార్ ముఠాలను రంగంలోని దింపి హత్యా రాజకీయాలు నడుపుతున్నాడని ఆరోపించారు. గ్రేటర్ విశాఖకు ఖండాంతర ఖ్యాతి దక్కాలంటే వైఎస్సార్సీపీ అభ్యర్ధి వంశీకృష్ణ శ్రీనివాస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పేదల పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అన్నారు. జివిఎంసి ఎన్నికల నేపథ్యంలో గురువారం సాయంత్రం స్థానిక 21వ వార్డు లోని చిస వాల్తేర్, వాపుస హెటల్ జంక్షన్ లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత 20 నెలలుగా చేపట్టిన అభీష్మది పసులను గుర్తించి పంచాయతీ ఎన్నికల్లో తరువాయి 7లో..

## సీఎం జగన్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు

### ఎమ్మెల్సీ అభ్యర్థులకు బీఫామ్ పత్రాలు అందజేసిన వైఎస్ జగన్



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు కలిశారు. వారికి సీఎం వైఎస్ జగన్.. బీఫామ్ పత్రాలను అందజేశారు. ఆరుగురు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గురువారం నామినేషన్లు వేయనున్నారు. ఇక్బాల్, కరీమున్నీసా, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, చల్లా భగీరథ, దువ్వాడ శ్రీనివాస్, సి.రామచంద్రయ్య నామినేషన్లు వేయనున్నారు. 5 సాధారణ ఖాళీలు, ఒక స్థానానికి ఉపఎన్నిక జరగనుంది.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ సీపీ ప్రాధాన్యం కల్పించింది. త్వరలో జరగనున్న ఎమ్మెల్యే కోటాలోని ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు ఆ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల పేర్లను గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. అంతేగాక ఇచ్చిన మాటకు సీఎం వైఎస్ జగన్ కట్టుబడిన తీరు అభ్యర్థుల ఎంపికలో కనిపిస్తోంది. తిరుపతి ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ మరణంతో ఆయన కుమారుడు బల్లి కళ్యాణ చక్రవర్తికి ఎస్సీ సామాజిక వర్గం కింద ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. అదేరీతిలో ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి మరణంతో ఖాళీ అయిన స్థానంలో ఆయన కుటుంబానికే తిరిగి అవకాశమిచ్చారు.

ముందే ఇచ్చిన హామీ మేరకు రామకృష్ణారెడ్డి కుమారుడు చల్లా భగీరథరెడ్డిని సీఎం ఎంపిక చేశారు. మరోవైపు మైనారిటీ వర్గానికి ప్రాధాన్యమిచ్చారు.

ఆ వర్గానికి చెందిన కరీమున్నీసా, మహ్మద్ ఇక్బాల్‌లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. హిందూపురం సమన్వయకర్త ఇక్బాల్ గత ఎన్నికల్లో ఓటమి చెందారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న ఆయనకు రెండోసారి అవకాశం కల్పించారు. శ్రీకాకుళం ఎంపీ స్థానానికి పోటీ చేసి ఓడిన దువ్వాడ శ్రీనివాస్‌కు న్యాయం చేయాలని పార్టీ నిర్ణయించింది. బీసీ కోటా కింద ఆయనను ఖరారు చేసిన సంగతి విధితమే.

## రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 7న క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలి

- మహిళా భద్రత, సాధికారితపై షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించాలి
- మహిళల భద్రతపై సీఎం జగన్ కీలక నిర్ణయాలు



అమరావతి: అంగన్‌వాడీల్లో నాడు - నేడు, వైఎస్సార్ ప్రీ ప్రైమరీ స్కూల్స్, సంపూర్ణ పోషణ పథకం, అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రత, సంక్షేమం, పురోభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 7న క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌తో 2000 స్టాండ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా దినోత్సవం రోజున ఎంపిక చేసిన షాపింగ్ సెంటర్లలో మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసే మహిళలకు 10శాతం రాయితీ ఇవ్వాలన్నారు.

మహిళా భద్రత, సాధికారితపై షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి వింగ్ నుంచి ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లకు సత్కారం చేయాలన్నారు. పోలీసు డిపార్ట్‌మెంటులో పనిచేస్తున్న మహిళలందరికీ ఆరోజు స్పెషల్ డే ఆఫ్‌గా ప్రకటించాలని అధికారులను ఆదేశించారు. అదనంగా మహిళా ఉద్యోగులకు 5 క్యాజువల్ లీవ్స్ ఇచ్చేందుకు సీఎం జగన్ అంగీకారం తెలిపారు. నాన్ గెజిటెడ్ మహిళా ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం తరఫున రూ.5లక్షలు ఇవ్వనున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. చేయూత కిరాణా దుకాణాల్లో అందుబాటులో శానిటరీ పాడ్స్, దానికోసం సెర్ప్, మెప్మా, హెచ్‌ఎల్‌ఎల్ మధ్య ఎంఓయూ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పదో తరగతి పూర్తిచేసిన బాలికలకు ప్లస్-1, ప్లస్-2ల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎం జగన్ తరువాయి 2లో..

## బెదిరింపులతో నామినేషన్ల ఉపసంహరణ జరగదు

### ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డి



తాడేపల్లి: మున్సిపల్ ఎన్నికల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తోందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డి అన్నారు. ఇప్పటికే 571 వార్డుల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఈ మేరకు తాడేపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ.. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. 20 నెలల కాలంలో ప్రజల్లో సీఎం తరువాయి 2లో..




## ప్రజారంజక పాలనకు ఏకగ్రీవాలే దర్పణం..

### మున్సిపల్ శాఖ మంత్రి బొత్ససత్యనారాయణ



తాడేపల్లి: పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సానుభూతి పరులను ఆదరించిన విధంగానే మున్సిపల్ ఎన్నికల్లో సైతం ప్రజలు తమ పార్టీ అభ్యర్థులకు పట్టం కడతారని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలనకు వరుసగా వస్తున్న ఫలితాలే దర్పనమన్నారు.

సీఎం జగన్ నాయకత్వాన్ని ప్రజలు పూర్తిగా విశ్వసించారు కాబట్టే మున్సిపల్ ఎన్నికల్లో 20, 797 తరువాయి 2లో..

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం

### జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. గురువారం జివిఎంసి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న పొరపాటు కూడా లేకుండా ఏర్పాట్లన్నీ పక్కాగా చేయాలన్నారు. గ్రేటర్ తరువాయి 2లో..

# సాగర్ మిత్ర పోస్టులకు మౌఖిక పరీక్షలు

## మత్స్య శాఖ జేడీ పి.వి.శ్రీనివాసరావు



శ్రీకాకుళం : సాగర్ మిత్ర పోస్టులకు మౌకిక పరీక్షలు సంయుక్త సుమిత్ కుమార్ అధ్యక్షతన గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగాయి. మొదటి విడతలో భర్తీ చేయనున్న 60మంది సాగర్ మిత్ర పోస్టుల కొరకు జిల్లావ్యాప్తంగా దర ఖాస్తులు ఆహ్వానించిన సంగతి విదితమే. అందులో భాగంగా 682 మంది అభ్యర్ధులు ఈ పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకోగా, అర్హతల మేరకు 190 మందిని ఎంపికచేయడం జరిగిందని మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు పి.వి.శ్రీనివాసరావు తెలిపారు. వీరిలో 100 మందిని పూర్తి అర్హులుగా గుర్తించి వారందరికీ గురువారం మౌకిక పరీక్షలకు నిర్వహించడం జరిగిందని, వారిలో60 మందిని సాగర్ మిత్ర పోస్టుల కొరకు ఎంపికచేసినట్లు ఆయన చెప్పారు. ఎంపికైన 60 మంది అభ్యర్ధులలో 9 మంది డిప్లమో ఇన్ ఫిషరీస్ చేసిన వారు ఉన్నారని, వీరందరికి నియామక పత్రాలను సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా అందించనున్నట్లు ఆయన చెప్పారు. కాంట్రాక్ట్ పద్దతిలో కొనసాగే ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్ధులకు నెలకు రూ.15 వేలు పారితోషికం ఉంటుందని, 2025 మార్చి వరకు ఈ పోస్టులు కొనసాగనున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. ఎం.ప్రసాదరావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సత్య నారాయణ, గోపీకృష్ణ, ఎఫ్.డి.ఓలు గంగాధర్, ధర్మరాజు పాత్రో, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవ డోస్ తీసుకున్న జిల్లా కలెక్టర్



శ్రీకాకుళం : జిల్లా కలెక్టర్ జె నివాస్ రెండవ డోస్ కోవిడ్ వ్యాక్సిన్ ను గురువారం తీసుకున్నారు. బర్మా కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో తీసుకున్నారు. ఫిబ్రవరి 4వ తేదీన మొదటి సారి వాక్సిన్ తీసుకున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె సి చంద్రనాయక్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథ రావు, బాల స్వాస్థ్య ఆరోగ్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భజలాలపై పరిశోధనకు గీతం పిహెచ్‌డి అవార్డు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధకురాలు పైలా.పవిత్ర విశాఖ నగరంలో భూగర్భ జలాల నాణ్యత ప్రమాణాలపై జరిపిన పరిశోధనకుగాను విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. విశాఖలో పెరుగుతున్న పట్టణ జనాభ, పారిశ్రామిక కాలుష్యంలకు తోడు రోజువారి అవసరాలకు భూగర్భ జలాల కోసం ఎక్కువ లోతుకు వెళ్లడం వల్ల సముద్రపు నీరు భూమి పొరలలోకి ప్రవేసించి నీరు కలుషితం అవుతోందని అమె తెలిపారు. ప్రస్తుత నీటి నాణ్యతతో దశాబ్ధాల క్రిందట విశాఖ నీటిపై జరిపిన నాణ్యత పరీక్షలను పరిశీలించగా భూగర్భ జలాల కాలుష్యం పెరిగినట్లు గురించామన్నారు. విశాఖలోని గృహల నుంచి వెలువడే మురుగు నీరు సహితం భూగర్భ జలాల నాణ్యతను దెబ్బతీస్తోందని తెలిపారు. నీటి నాణ్యతను పెంచడానికి సముద్రం ప్రక్కనేగల కాలనీలలో వర్షపు నీటి ద్వారా భూగర్భ జలాలను రీచార్జి చేయడం, కృత్రిమ విధానంలో బావులను రీచార్జి చేయడం అవసరమని సూచించారు. గీతం రసాయన శాస్త్ర విభాగం డాక్టర్ ఎల్.వైకుంఠరావు పర్యవేక్షణలో తాను జరిపిన పరిశోధన ద్వారా ఫలితాలు వెల్లడైనట్లు తెలిపారు.

## 47 వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కె.కె రాజు

### - వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు



కంచరపాలెం : గురువారం 47 వార్డులో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో రాంజీ ఎస్టేట్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు. అనంతరం టిడిపి కి నుండి సాయి గణేష్,హనుమ, సంతోష్,పవన్ పలువురు50 మంది కార్యకర్తలు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కె.కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు,కొరిబిల్లి విజయ్,వసంతల అప్పారావు,యన్. రవికుమార్, సుకుమార్,రాఘవులు,కృపా,జగజ్జీవనారావు,సురేష్,లక్ష్మణ రావు,సాయి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై డ్రైవ్ ...



కంచరపాలెం : స్వచ్ఛ సర్వేక్షణ వంద రోజుల కార్యక్రమంలో బాగంగా జీవీఎంసీ జోన్ - 5సహాయక వైద్యాధి కారి ఏ రాజేష్ ఉత్తర నియోజక వర్గం పరిధి జీవీఎంసీ 53 వ వార్డు మర్రిపాలెం , జ్యోతి నగర్ , డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ తదితర ప్రాంతల్లో గురువరం ఉదయం పారిశుధ్య పనులపై డ్రైవ్ నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు తడి -పొడి చెత్త మీద, పరిసరాల ,వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ కవర్ల వినయోగం వల్ల కలిగే దృష్ ప్రభావాలు, మలేరియా, డెంగ్యూ జ్వరాలు , కోవిడ్ 19 వైరస్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ పలు సూచనలు చేసారు.

కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ రమణ , సచివాలయం కార్యదర్శులు సంతోష్ , భవానీ జివిఎంసి పారిశుధ్య సిబ్బంది పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గున్నారు ..

## రేషన్ సరకుల పంపిణీ పై

# విజిలెన్స్ తనిఖీలు ...



కంచరపాలెం :రాష్ట్ర ప్రభుత్వం వాహనాల ద్వార ఇంటింటికి సరపర చేస్తున్న రేషన్ సరకుల పంపిణీ పై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదనపు ఎస్పి జి.స్వరూపారాణి తనిఖీలు చేపట్టారు. ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి మురళీ నగర్ తదతర ప్రాంతల్లో గురువారం రేషన్ సరకుల పంపిణీ చేస్తున్న వాహనాలను నేరుగా పరిశీలించారు. ఇంటింట రేషన్ సరకులు అందుతున్న విదానాన్ని లబ్ధి దారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయం సిబ్బంది తో సమీక్షించిన ఆమే రేషన్ సరుకుల పంపిణీ పై ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా వాహనాల్లో అందిస్తున్న రేషన్ సరకుల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని అదికారులు తెలియ జేసారు.

రేషన్ సరకుల పంపిణీ పై సంతృప్తి వ్యక్తం చేసిన అదికారులు లబ్ది దారుల సౌకర్యార్థం సాయంత్రం సమయంలో రేషన్ సరకుల పంపిణీ వాహనాలకు ఆయా వార్డు సచివాలయం ఆవరణలో ఉంచాలని సిబ్బందికి సూచించారు .

కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పి .అన్నెపు నర్సింహమూర్తి, సి.ఐ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్కా రాజశేఖర్



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండపేట నియోజకవర్గంనకు చెందిన నక్కా రాజశేఖర్‌ను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి.సుబ్బారాయుడు నుండి ఉత్తర్వులు అందినట్లు రాజశేఖర్ మీడియా ప్రతినిధులకు తెలిపారు. కాకినాడ పిఆర్ కళాశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న రాజశేఖర్ అనేక దళిత ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తున్న ఆయన ఉద్యోగుల సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్‌వాది అయిన రాజశేఖర్ విద్యకు దూరంగా వున్న దళిత విద్యార్దులను ప్రోత్సహించి వారికి తన సొంత ఖర్చులతో చదివించడం ఫీజులు కట్టడం వంటి కార్యక్రమాలు చేపడు తున్నారు. బాధితులుకు భోజన సదు పాయం కల్పించడమే కాకుండా వసతి ఏర్పాటు చెయ్యడం వంటి కార్యక్రమాలు చేపట్టి పలువురు నుండి ప్రశంసలు అందుకున్నారు. ఎటువంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా పలుసేవ కార్యక్రమాలు చేపట్టడం వెనుకబడిన కులాల్లో చైతన్యం నింపడం వాళ్ళకు ఎటువంటి కష్టం వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించడం ఈయన నైజం.త్వరలో ఏర్పాటు అయ్యే రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లో రాజశేఖర్‌కు చోటు కల్పించాలని వైఎస్.జగన్ మోహన్ రెడ్డిని అయన అభిమానులు కోరుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

## రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 7న క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలి



అధికారులను అదేశించారు. జూనియర్ కాలేజీల నుంచి పైస్థాయి కాలేజీల వరకు 'దిశ' పై ప్రచారం నిర్వహిస్తూ హోర్డింగులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులను ఆదేశించారు. అందులో 'దిశ యాప్' సహా అన్నిరకాల వివరాలు ఉంచాలని సూచించారు. దిశ కింద తీసుకుంటున్న చర్యలు, వాటిపై అవగాహన కోసం విస్తృతంగా ప్రచారంకొనసాగించాలని అధకారులకు సీఎం జగన్ సూచించారు. వైఎస్సార్ ప్రీ ప్రైమరీ స్కూల్స్‌పై నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్‌కు మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులు అంగన్‌వాడీల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఇవ్వనున్న పుస్తకాలు, బోధనోపకరణాలను చూపించగా వాటిని సీఎం జగన్ పరిశీలించారు.

### అంగన్‌వాడీల్లో నాడు-నేడు

44,119 అంగన్ వాడీల్లో నాడు-నేడు కింద ఉన్నవాటి అభివృద్ధి, కొత్త నిర్మాణాలు చేపట్టాలని సీఎం జగన్ అధికారలును ఆదేశించారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఏక కాలంలో అంగన్‌వాడీ భవనాల పనులు ప్రారంభం కావాలన్నారు. పీపీ-1 పిల్లలకు 4,17,508 పుస్తకాలు, అలాగే పీపీ-2 పిల్లలకు 4,17,508 పుస్తకాలను ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. మార్చి 20 నుంచి మొదలు కానున్న పుస్తకాల పంపిణీ ఏప్రిల్ 5 నాటికి పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. వాటితోపాటు అంగన్‌వాడీలకు ఇవ్వనున్న 26 బోధనోపకరణాల్లో ప్రభుత్వం ఇప్పటికే 16పంపిణీ చేసిందని, మిగిలిన 10 బోధనోపకరణాలు నెల రోజుల్లోగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. స్కూళ్లలో పిల్లలకు ఇంగ్లీష్, తెలుగు డిక్షనరీ అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ కూడా ఒక పదం చొప్పున నేర్చుకునేలా చూడాలని సూచించారు. ఈ తరహాలోనే అంగన్‌వాడీల్లో కూడా ఒక కార్యక్రమాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం

వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ పథకాలపై పోస్టర్ల ద్వారా వివరాలు అందిస్తున్నామని అధికారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ, వార్డు సచివాలయం, అంగన్‌వాడీ సెంటర్లలో కూడా ఈ పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే పిల్లలకు మంచి ఆహారం అందించడం, శుభ్రతలపై నిర్దేశించిన విధివిధానాలతో ఎస్‌ఓపీ బుక్‌ను అందిస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు తెలియజేశారు. దానిపై రూపొందించిన వీడియోలను వారికి షేర్ చేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమీక్షలో మహిళా, శిశు సంక్షేమశాఖా మంత్రి తానేటి వనిత, డీజీపీ గౌతం సవాంగ్, ఉన్నత విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్ చంద్ర, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి వై శ్రీలక్ష్మి, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, జీఏడీ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ ఏ రవిశంకర్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, డీఐజీ (టెక్నికల్ సర్వీసెస్) జి పాలరాజు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, దిశ ప్రత్యేక అధికారులు కృతికా శుక్లా, దీపికా పాటిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బెదిరింపులతో నామినేషన్ల ఉపసంహరణ జరగదు

సుస్థిరస్థానం సంపాదించు కున్నారని.. ఈ నేపథ్యంలో ప్రజలు తమ అభిమానాన్ని చాటుతూ వైస్సార్‌సీపీకి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. మరోవైపు ఏకగ్రీవాలపై ఎల్లో మీడియాలో దిగజారుడు కథనాలు రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే బెదిరింపులతో నామినేషన్ల ఉపసంహరణ జరగవని స్పష్టం చేశారు. ఎల్లో మీడియా కథనాలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని సజ్జల పేర్కొన్నారు. పార్టీ తరపున పరువునష్టం దావా వేస్తామని అన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని, అబద్దాలతో ప్రజలను మోసం చేద్దామని బాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 20నెలల్లో సాధించిన ప్రగతిని ప్రజల ముందు పెడతామని, అధికారంలోకి రాగానే 4 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. లబ్ధిదారుల ఖాతాల్లోకే నేరుగా నగదు జమ చేస్తున్నామని, సంక్షేమాన్ని ప్రజల ఇంటి వద్దకే తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. మహిళలను బలోపేతం చేసే అన్ని కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మంచి చేసిన ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో మద్దతు పలకాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం

విశాఖ మున్సి పల్ కార్పొరేషన్, నర్సీపట్నం, యలమంచిలి మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపరు, బ్యాలెట్ పెట్టెలు మొదలైనవన్నీ సిద్ధం చేసి జోనల్ కార్యాలయాలకు అందజేయాలన్నారు. జోనల్ కమిషనర్లు పోలింగ్ స్టేషన్ల వారీగా విభజన చేయాలన్నారు. సెక్టార్, రూట్ అధికారులు తాము చేయబోయే పనులకు సిద్ధం కావాలన్నారు. ఓటర్ల జాబితాలు, మార్కుడు కాపీలు సిద్ధం చేసుకోవాలని ఫోటో వోటర్ స్లిప్పులు పంపిణీ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను మరోసారి తనిఖీ చేసి తాగునీరు, వాడుక నీరుతో సహా అన్ని మౌలిక వసతులు పరిశీలించాలన్నారు.వారికి కేటాయించిన మార్గాల ద్వారా రవాణా ఏర్పాట్లు పోలింగ్ అధికారులు సిబ్బంది సూక్ష్మ పరిశీలకులు వీడియోగ్రఫీ వెబ్ కాస్టింగ్ లను బట్టి అవసరమగు వాహనాల సంఖ్య సరి చూసుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టేటజిక్ సర్వెలన్స్ టీమ్ లు వేగంగా స్పందించాలన్నారు. 8వ తేదీ సాయంత్రం గం.5-00ల నుండి మద్యం విక్రయాలను ఆపివేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లను సిద్ధం చేయాలన్నారు. రేపటి నుంచి 9వ తేదీ సాయంకాలం వరకూ జోనల్ కమిషనర్ల పరిధిలో ఏర్పాట్లను పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. 10 వ తేదీన సెలవు జిల్లాలో జివిఎంసి ఎలమంచిలి మునిసిపాలిటీల్లో ఉన్నందున ఈ నెల 10వ తేదీన ప్రభుత్వ సెలవు దినాన్ని ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివియంసి కమిషనర్ నాగమణి, జాయింట్ కలెక్టర్లు ఎం.వేణుగోపాలరెడ్డి, ఆర్.గోవిందరావు, అడిషనల్ కమిషనర్లు ఆశాజ్యోతి, రమణి, సన్యాసిరావు, ఆర్డీవోలు పెంచల కిషోర్, సీతారామారావు తదితరులు పాల్గొనగా నర్సీపట్నం సబ్- కలెక్టరు ఎన్.మౌర్య, ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ప్రజారంజక పాలనకు ఏకగ్రీవాలే దర్పణం..

వార్డులకు గాను 571 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. పన్నులు పెంచుతామంటూ చంద్రబాబు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని, సీఎం జగన్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయమే తీసుకుంటుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా చేసిన సంస్కరణల్లో భాగంగా చట్టం చేసామే కానీ, చంద్రబాబులా ఇష్టారాజ్యంగా పన్నులు పెంచలేదని తెలిపారు.

పట్టణ ప్రజల వైద్య అవసరాలు తీర్చే నిమిత్తం సీఎం జగన్ చేతుల మీదుగా త్వరలో 550 అర్బన్ క్లినిక్‌లు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నాడు నేడు పథకం కింద స్కూల్‌లు అభివృద్ధి బాట పడుతున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మొద్దని ప్రజలను అభ్యర్ధించారు. విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం జరుగనున్న రేపటి బంద్‌కు సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు...దాని కోసం ఏమి చేయాలో అన్నీ చేస్తామని వివరించారు.

# ఈనెల 7న మహిళా జర్నలిస్టులకు సత్కారం

## వీజేఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకులు



విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ నెల 7న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, సొడిశెట్టి దుర్గారావులు తెలిపారు. ఈ మేరకు గురువారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై కార్యవర్గం చర్చించింది. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరి గానే ఈ ఏడాది కూడా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు మహిళా జర్నలిస్టులను,ప్రజాపిత బ్రహ్మకుమారీస్‌ను కూడా సత్కరించనున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం ప్రెస్ క్లబ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ప్రముఖుల చేతుల మీదుగా ఆయా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు.

కావున ఆయా కార్యక్రమాల్లో జర్నలిస్టు మిత్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజు పట్నాయక్,టి.నానాజీ.జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్,కార్యవర్గ సభ్యులు శేఖర్‌మంత్రి తది తరులు పాల్గొన్నారు.





*ఆంధ్రాయూనివర్శిటీలో అపోలో ఫార్మశీ వారు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ఏయూ రిజిష్టర్ ఆచార్య కృష్ణమోహన్ ప్రారంభించారు. 150 మందికి పైగా ఏయూ ఉద్యోగులు విచ్చేసి బీపీ, షుగర్, డెంటల్ మరియు జనరల్ చెక్‌అప్ పరీక్షలు చేయుచున్నారు. వారికి తగిన సూచనలు అందించారు. శిబిరం నిర్వహణకు సహకరించిన ఏయూ యాజమాన్యానికి అపోలో ఫార్మశీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.*

# బీజేపీ అరకు జిల్లా కార్యదర్శిగా కూడ నూకరాజు



కూడ నూకరాజు

కొయ్యూరు : బీజేపీ అరకు జిల్లా కార్యదర్శిగా కూడ నూకరాజును నియమించారు. కొయ్యూరు మండలం కొత్తలోవ గ్రామానికి చెందిన నూకరాజు మొదటిగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలో పని చేసి 2015లో భారతీయ జనతా పార్టీలో చేరి మొదటగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలో అనేక సేవలు అందించారు. 2017లో కొయ్యూరు మండల బిజెపి అధ్యక్షులుగా 2019 వరకు పార్టీ బలోపేతం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రజాసమస్యలపై నిరంతరం పని చేశారన్నారు. ఇటీవల కొయ్యూరు మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. నూకరాజు పనితీరును గుర్తించి పార్టీ పెద్దలు బిజెపి అరకు జిల్లా కార్యదర్శిగా నియమించారు. దీంతో నూకరాజును పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎ.ఎమ్.నాయుడు



పరవాడ : జివిఎమ్‌సి పరిధిలో గల దేశపాత్రునిపాలెం గ్రామ అరాధ్యదేవతైన శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారిని గురువారము వైయస్‌ఆర్‌సీపీ 79వ వార్డు వైసీపీ అభ్యర్థి అప్పికొండ మహలక్ష్మినాయుడు దర్శించుకున్నారు. అనంతరము ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లును అభ్యర్థిం చారు. తనను నమ్మి ఓటువేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిబినాయుడు, గుర్రం శ్రీను కాసు అంజిరెడ్డి, శ్రీనువాస్ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



సింహచలం : శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి వారిని గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దర్శించు కున్నారు. పురపాలక ఎన్నికల ప్రచారంలో భాగంగావిశాఖకు వచ్చిన ఆయన సింహగిరి కి వచ్చారు ఆలయ అదికారులు సాదరంగా స్వాగతం పలుకగా ఆలయంలోని మహిమాన్వీత కప్ప స్తంబాన్ని ఆలింగనం చేసుకున్నారు అనంతరం అంతరాల యంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆలయ అదికారులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్ర్యమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ మరియు98 వ వార్డు కార్పోరేట్ అభ్యర్థి పిశిని వరహా నరసింహం టీడీపీ స్పోక్ పర్సన్ సతివాడ శంకర్ రావు ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మైచర్లపాలెం లో ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



పూజలందుకుంటున్న
మైచెర్లపాలెం అభయ ఆంజనేయ స్వామి వారు

చోడవరం : మండలంలోని మైచర్ల పాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఉత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు సతీష్ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అలంకరణ నిర్వహించి అనంతరం సింధూరం, తమలపాకులు, నిమ్మకాయలతో విశేష పూజలు జరిపి ప్రసాద వితరణ చేపట్టారు. మధ్యాహ్నం జిల్లాస్థాయి ఎడ్ల బండి పరుగు పందాలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. రాత్రి పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూరే మాణిక్యం, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసిలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు





పరవాడ : ఎన్‌టిపిసి సింహాద్రిలో 50 వ జాతీయ భద్రతా వారోత్సవం ఫిబ్రవరి 26 నుండి 2021 మార్చి 04 వరకు ముగిసాయి. మరియు ప్లాంట్ ప్రాంగణంలో మెరిసే ఫంక్షన్ జరిగింది. గ్రూప్ జనరల్ మేనేజర్ దివాకర్ కౌశిక్, కర్మాగారాల జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ జె.శివ శంకర్ రెడ్డి. విశాఖ పట్నం, ష. జి సి చౌక్సే, జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం), ష. ఆర్.కె హ్,జనరల్ మేనేజర్ (ఓపిఎన్), సుబాష్ గార్గ్, జిఎం (మెయిన్ట్) మరియు ఎంఎన్‌విఎస్ భాస్కర్, జిఎం (ఎఫ్‌ఎం) ముగింపు కార్యక్రమానికి హాజరై సభలో ప్రసంగించారు.

'భద్రతా ప్రతిజ్ఞ' పరిపాలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విశాఖపట్నం జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ విశాఖపట్నం గౌరవ అతిథి జె శివ శంకర్ రెడ్డి, ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్మెంట్ విభాగంలో సింహాద్రి ప్రాజెక్ట్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఉత్తమ భద్రతా సంస్కృతిని సాధించడానికి సమైక్యత మరియు పాల్గొనే విధానం యొక్క అవసరాన్ని ఆయన ఉద్యోగులకు నొక్కి చెప్పారు. పరిశ్రమలపై మారుతున్న సామాజిక అవగాహనల కింద, నిర్వహణ ప్రారంభంలోనే భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణ సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు.తన ప్రసంగంలో గ్రూప్ జనరల్ మేనేజర్ దివాకర్ కౌశిక్ మాట్లాడుతూ, సింహాద్రి స్టేషన్ వద్ద ప్రమాద రహిత పని వాతావరణాన్ని పెంపొందించడానికి మేనేజ్మెంట్ కట్టుబడి ఉందని మరియు అన్ని మార్గాలు మరియు మార్గాలను అన్వేషించండి. చౌక్సే, జిఎమ్ (ఒఅండ్ ఎమ్ )అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించాలని ఉద్యోగులు మరియు కార్మికులందరికీ విజ్ఞప్తి చేసింది. అంతకుముందు సిహెచ్ సత్యనారాయణ, ఎజిఎం (భద్రత) 2020 - 2021 సంవత్సరంలో ప్రమాద నివారణ కోసం సింహాద్రిలో చేపట్టిన భద్రతా శిక్షణలు, భద్రతా తనిఖీలు, భద్రతా ప్రచారాలు మరియు ఇతర అవగాహన కార్యక్రమాలు వంటి వివిధ భద్రతా చర్యలను అంచనా వేసింది.

యూనియన్ ప్రతినిధి రాజా లింగం ఈ సభలో ప్రసంగించారు మరియు భద్రత కోసం యూనియన్ యొక్క అన్ని సహకారాన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. 'జీవితంలో భద్రత యొక్క ప్రాముఖ్యత' పై భద్రతా స్కిట్‌ను భద్రతా పర్యవేక్షకులు ఆడారు, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. భద్రతా వారంలో నిర్వహించిన వివిధ భద్రతా పోటీలలో విజేతలకు బహుమతులు ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి, సిఐఎస్ఎఫ్, సింహాద్రికి చెందిన కాంట్రాక్టింగ్ అసోసియేట్స్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర బంద్ కు సహకరించండి



అరకులోయ : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించాలని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు జరిగే బంద్కు వ్యవసాయ కార్మిక సంఘ ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం సహకరించాలని ఆయా సంఘాల నాయకులు గురువారం అరకులోయ నియోజక వర్గ ఎమ్మెల్యే పాల్గొన్న కు పత్రం అందించారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్ర ప్రజల సాధించిన ఉక్కు ఫ్యాక్టరీ బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం ఆంధ్ర ప్రజలకు తీవ్రంగా ద్రోహం చేయ డమే బిజెపి ప్రభుత్వం తక్షణమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వాళ్లని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు టిడిపి నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు విశాఖలో జరగబోయే గవర జాతీయుల ఆత్మీయ సమావేశం



చోడవరం వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు

చోడవరం : విశాఖపట్నం బిర్లా జంక్షన్ సమీపం లో గల కేరళ కళా భవన్ నందు ఆంధ్ర ప్రదేశ్ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో జరగబోయే గవర జాతీయుల ఆత్మీయ సమావేశం నేడు (శుక్రవారం) జరగనున్నట్లు వైసిపి సీనియర్ నాయకులు, చోడవరం గౌరీ సంఘం నాయకులు , శరగడం సిమ్మి నాయుడు తెలిపారు. సాయంత్రం ఏడు గంటలకు జరగబోయే....

ఈ కార్యక్రమానికి వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పాల్గొంటారని, గవర జాతీయులు, వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు ఆత్మీయ సమావేశానికి హాజరుకావాలని గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చినట్లు సిమ్మి నాయుడు తెలిపారు.

# ప్రమాదవశాత్తు ఉపాధ్యాయుడు మృతి



పాడేరు: పాడేరు పరిధిలో వంతడపల్లిగ్రామ సమీపంలో ఉన్న వంతెన నుంచి బైకు తో ప్రమాదవశాత్తు గెడ్డలో పడి మినుముల.బాలన్న అనే ఉపాధ్యాయుడు గురువారం మృతి చెందాడు ఈ క్రమంలో వంతెన నుంచి పడి ఇతను ఉన్న బైకు తలకిందు లైంది. నీటిలో మునిగి ఉండడం చూసిన స్థానికులు రక్షించే ప్రయత్నం చేశారు. అప్పటికే ఉపాధ్యా యుడు మృతి చెందారని స్థానికులు అంటున్నారు. ఉపాధ్యాయుడు బాలన్న కి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.పాఠశాల ఉపాధ్యాయుడు బాలన్న మృతి పట్ల పలువురు ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# వార్డులో సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తా





గోపాలపట్నం : జీవీఎంసీ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా 92వ వార్డు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బివిఎస్ఎస్ దేవి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించ వలసినదిగా ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానని అన్నారు పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్నినిలబెట్టుకుని పార్టీ గెలుపునకు కృషి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బెహర భాస్కరరావు ,బెహరా విజయ చైతన్య, బెహరా రవితేజ, వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, గేదెలమురళీకృష్ణ, కంపర సత్తిబాబు,ముక్కు శివాజీ, తలాసువెంకటరావు,శ ారగడం సురేష్, ఇంకా అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీ

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ఏర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది.

యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొం దరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

# గాజువాక లో నారా లోకేశ్ రోడ్ షో

-వైకాపా ని తరిమికొట్టండి

-మ్యానిఫెస్టోను చూసి ఓటు వేయండి



గాజువాక : మున్సిపల్ పోరులో వైకాపాని తరిమికొట్టాలని, తెదేపా విడుదల చేసిన మ్యానిఫెస్టోను చూసి ఓటు వెయ్యండని ఓటర్లకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. గురువారం గాజువాక నుంచి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభిం చారు. నగరానికి చేరుకున్న లోకేశ్‌కు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. తొలుత సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న అనంతరం గాజువాకలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు. గాజువాకలోని పలు వార్డులలో నిర్వహించిన రోడ్ షో మాట్లాడారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెదేపా మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పరిపాలనా రాజధాని అని చెప్పి విశాఖలో కనీసం ఒక రోడ్డైనా వేశారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ హయాంలో విశాఖకు తీసుకొచ్చిన మెడ్‌టెక్ పార్క్ లాంటి పరిశ్రమలు కరోనా సంక్షోభ సమయంలో జాతీయ స్థాయిలో ఖ్యాతి చాటాయన్నారు. జిల్లావ్యాప్తంగా 73వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. విశాఖ మేయర్ పీఠం తమదేనని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ని తరిమికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటివరకు అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ రూపురేఖలు ఏం మార్చారో చెప్పాలని, ఇన్నాళ్లు వైసీపీ నేతలు ఏం పీకారని లోకేష్ విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు కోసం పోరాటాలు చేసే దుస్థితి వచ్చిందని లోకేష్ పేర్కొన్నారు. విశాఖకు ఏ2 విజయసాయిరెడ్డి వచ్చిన తర్వాత భూదందాలు పెరిగి పోయాయని అక్రమాలు కొనసాగుతున్నాయని విమర్శలు గుప్పించారు. జీవీఎంసీ ఎన్నికలో తెదేపాకు మద్దతు తెలిపాలని అన్నారు. సుమారు 10 ప్రధాన సమస్యలు పరిష్కరించే దిశగా మ్యానిఫెస్టో రూపుదిద్దామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే మూత పడ్డ అన్నా కాంటీన్ లను తెరిపిస్తామని, ఇంటి పన్ను బకాయిలను మాఫీ చేస్తామని, ఇంటి పన్నులు పెరగకుండా చూస్తామని, అలాగే ఆటో కార్మికులకు ఆటో స్టాండ్ లను ఏర్పాటు చేస్తామని, వారికి మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు తెదేపా అభ్యర్థులను గెలిపించాలని, మేయర్ పీఠాన్ని బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు కార్పొరేటర్ అభ్యర్థులు రఫీ,శ్రీనివాసరావు, గాంధీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

**స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో నే కొనసాగించాలి....**

**- నారా లోకేశ్ డిమాండ్**

విశాఖ స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ ఎదుట ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దీక్ష చేస్తున్న కార్మికులకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మద్దతు తెలిపారు. 5న జరిగే బంద్‌కు టీడీపీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించబోమని నారా లోకేష్ పేర్కొన్నారు.



## కేసులెత్తేశామని సమన్లు జారీ ఏంటీ...? - కాపు జేఏసీ ఆవేదన

కాకినాడ : కేసులెత్తేసామని సమన్లు జారీ చేయడమేమిటని దీనిపై కాపు ప్రజా ప్రతినిధులు స్పందించాలని రాష్ట్ర కాపు జేఏసీ నాయకుడు వాసి రెడ్డి ఏసుదాసు అన్నారు.గురువారం ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో రాష్ట్ర కాపు ఏఏసీ నాయకుడు వాసిరెడ్డి అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 జనవరి 31న తుని లో జరిగిన కాపు ఐక్య గర్జన పేరుతో ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న 13జిల్లాలా నుండే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన కాపు సామాజిక వర్గానికి చెందిన సుమారు 10 నుండి 12 లక్షల మంది హాజరయ్యారని అప్పుడు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలు చెప్పాయన్నారు.అలాగే అప్పుడు జరిగిన రైలు సంఘటనకు కాపులకు సంభందం లేదని.ఆసంఘటన కొన్ని విద్రోహ శక్తులు పని అని.అప్పుడు. ప్రతి పక్షంలోను ఇప్పుడు పాలక పక్షంలో ఉన్న నాయకులు అప్పుడు అధికారంలో ఉన్న వారు చెప్పటం జరిగిందన్నారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13జిల్లాలో కాపులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.ఇప్పుడు అరవై ఒక్క నెలల తరువాత ఎంక్వ యిరీతో సంబంధం లేకుండా కేవలం నలభై ఒక్క మందికి సమన్లు పంపడం దారుణమైన చర్యగా కాపు జెఏసి తరపున ఖండిస్తున్నమని అన్నారు.నిజంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నాయకులకు చిత్తశుద్ధి కాపులపై అభిమానం ఉంటే ఆరోజు స్టేజ్ మీద ఉన్న అన్ని పార్టీల నాయకులపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# కవి సమయం

## 'శూన్యంలో... చుక్క'

నాకొద్దు- నాకొద్దు  
దేవుడు నా కొద్దు  
ఆ, దేవుడు నా కొద్దు  
ఈ, దేవుడు నాకొద్దు  
ఏ, దేవుడు నాకొద్దు  
పాపాలు చేయించి  
ప్రాయచిత్తం చేయించే  
ఆ, దేవుడు నా కొద్దు  
ఏ జన్మలు నా కొద్దు  
ఏ సు:ఖాలు నా కొద్దు  
ఏ కష్టాలు నా కొద్దు  
చావూ... పుట్టుకలు సృష్టించే  
ఆ, దేవుడు నా కొద్దు... ...'నాకొద్దు'  
పగలంతా ఈగలతో,  
రాత్రంతా దోమలతో,  
ప్రాణాలు పీడిస్తున్న  
ఆ, దేవుడు నాకొద్దు  
జల చరముల్లా!  
భూమిపై మనుష్యుల్లా!  
కారణ్యపు జంతువుల్లా!  
ఒకర్ని - ఒకరు బక్షింపజేసే  
చీ!! అలాంటి పాపపు జన్మలు- సృష్టించే  
ఆ, దేవుడు నా కొద్దు  
ఆ, సృష్టిలో స్థానము నాకొద్దు ...'నా కొద్దు'  
ఆకలిని సృష్టించి, ఆరాచకాలు  
చేయించే- ఆ దేవుడు నా కొద్దు  
కనికరం లేని - కన్పించని  
ఆ, దేవుడు నా కొద్దు  
ఆ, దేవుడ్ని తలచి  
ఏ రాయినో! ఏ పుట్టనో!  
పూజించుట నాకొద్దు  
భువిపై రంగస్థలం సృష్టించి  
నాటకాలు ఆడించే ఆ, దేవుడు నా కొద్దు  
హాని చెయ్యని- హాని పొందని  
శూన్యంలో-చుక్కలా ఉత్తేజంనై ఉండాలి ... 'నాకొద్దు'


... కవితా రచన  
యల్.సిద్ధు

# పంచాంగం

మాసం : మాఘ; తిథి : సప్తమి రా.11.47; అనూరాధ రా.2.20; వ.ఉ.7.43ల 9.12.

శుక్రవారం 05-03-2021

a **మేషం :** ఏ విషయం లోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది. b **వృషభం :** దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘ రోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. c **మిథునం :** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. d **కర్కాటకం :** ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శి స్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. e **సింహం :** ని ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు. f**కన్య :** ఆలయ సందర్శ నాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. g **తుల :**( ప్రయాణాలలోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు.. రావాణా రంగాల లోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. h **వృశ్చికం :** ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదు ర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. i **ధనుస్సు :**స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించుకోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది. j **మకరం :**అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. k **కుంభం :** దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. L **మీనం :** దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయసమకారం లభిస్తుంది.



# విశ్వసిస్తేనే భగవద్దర్శనం

## సంకీర్తన


భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించకపోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చగలవు. కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేందుకు ప్రయత్నించాలి. మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమకూరుస్తాడు. మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీరలేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అనిపించి ఉండాలి. అందుకే పరమాత్మ మనకు అనుగ్రహించలేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు.

అయినా వారిలోని అశాంతిని పారదోలుకోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవాకార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు. అయినా వారిలో శాంతి లేదు. వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించినప్పుడే బ్రతుకు పునీతమవుతుంది. మనఃపూర్వకంగా భగవంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృఎప్తి అనేది వుండదు.

తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలోచించడు, ఆయనకోసం మనమెంత తపిస్తున్నామనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పదిమందిని పోగేసి మీమాంసలు చేయవద్దు. సంశయాత్ములకు భగవంతుడు సందేహాస్పదుడే! దైవ కార్యాలకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి.

తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు. మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచుకుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు. భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!



## అసమాన పంపకము దస్తావేజు పోయినది

నేను అనగా పల్లా ఆదిలక్ష్మి, W/o.లేటు అప్పారావు, # 57-01-52, గోకుల్ నగర్, కంచరపాలెం, విశాఖపట్నం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా బావగారైన పల్లా రామునాయుడు మరియు నా భర్తగారైన పల్లా అప్పారావు గారు తే.06-05-2006 దీన వ్రాసుకున్న రిజిష్టర్డు **అసమాన పంపకము దస్తావేజు నెం.2214/2006 & S.NO.7690/2011.,** నేను తే. 30-01-2021 దీన నా నివాసం నుండి కంచరపాలెం మెట్టుకు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో పై తెలిపిన ఒరిజినల్ రిజిష్టరు అసమాన పంపకము దస్తావేజు పోయినది. కావున ఎవరికైననూ అసమాన పంపకము దస్తావేజు దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ కు తెలియజేయగలరు. వారికి తగు పారితోషకం ఇవ్వబడును.

**పల్లా ఆదిలక్ష్మి**, W/o. లేటు అప్పారావు # 57-01-52, గోకుల్‌నగర్, కంచరపాలెం, విశాఖపట్నం. **Cell : 9248159449**



92వ వార్డు టైలర్స్ కాలనీ నుండి టీడీపీ మహిళా కార్యకర్తలు పలువురు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ అభ్యర్థి స్వాతి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం.

## 38వ వార్డు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థిని గోడి విజయలక్ష్మి ప్రచారం



విశాఖపట్నం : జివియంసి ముప్పైఎనిమిది వ వార్డు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థిని గోడి విజయలక్ష్మి ప్రచారాన్ని ముమ్మరం చేసారు. గురువారం వార్డు లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు.వార్డు అధ్యక్షుడు గోడీ నరసింహాచారి ఇంటిఇంటికీ తిరిగి సైకిలు గుర్తుపై ఓటు వేసి గోడి విజయలక్ష్మి ని గెలిపించాలని అభ్యర్థించారు.గాంధీ బొమ్మ ఏరియా, శివాలయం వీధిలో ప్రతీ ఇంటికీ వెళ్లి స్థానికులమైన తమకు వార్డు పై పూర్తి అవగాహన ఉందని,వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు.దీర్ఘకాలికంగా వార్డులో ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రచారానికి వచ్చిన నరసింహాచారికి వార్డు ప్రజలు ఆప్యాయంగా ఆహ్వానించి తప్పనిసరిగా గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. నరసింహచారి వెంట మజ్జి త్రినాధ్,పక్కి కొండ బాబు, కుప్పిలి మణి, భూషణ్, చిప్పాడ చంద్రరావు, పెద్దగాడ గోపీ, తాళాబత్తుల మూర్తి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## కొమిరలో మెడికల్ క్యాంపు



మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం కొమిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం 104 సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సుగర్, బిపి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ రాజు, 104 సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్నపాలెం కాశీ విశ్వేశ్వరుని దర్శించుకున్న దిగంబర నాగబాబా



వెంకన్నపాలెం కాశీ విశ్వేశ్వర శివలింగమును దర్శించుకుంటున్న నాగ బాబా

చోడవరం : మండలంలోని వెంకన్నపాలెంలో అతి పురాతనమైన కాశీ విశ్వేశ్వర స్వామి వారిని వారణాసి నుండి వచ్చిన పంచదశ నం, జూనా అ కాడ శ్రీ కమలేష్ గిరి నాగబాబా గురువారం స్వామి వారిని దర్శించుకున్నారు. శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.

శివరాత్రి మహోత్సవం సందర్భంగా దేశ పర్యటనలో భాగంగా ఇక్కడి కాశీ విశ్వేశ్వర స్వామి వారి దర్శించుకోవడం జరిగిందని, స్వామి వారిని దర్శించుకోవడం

ఇది మూడవ సారి, ఎంతో చారిత్రకమైన ఈ కాశీ శివలింగ మహత్య మును నాగ బాబా వివరించారు. వారికి కాశీ విశ్వేశ్వర ఆలయ నిర్వాహకులు రేజటి నరసింహా చార్యులు (చారి) సాదర స్వాగతం పలికారు.



గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేతాజీ వీధిలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో 91 వ వార్డు వైసిపి అభ్యర్థి కుంచె జోత్స్నా మాట్లాడుతున్న దృశ్యం



జీవీఎంసీ ఎన్నికలలో భాగంగా 90వ వార్డు సుసర్ల కాలనీ, సీతారామరాజు నగర్, ఏపీఎస్‌సిబి కాలనీ తదితర ప్రాంతాలలో వైఎస్ఆర్సిపి వార్డు కార్పొరేటర్ అభ్యర్థి చుక్క ప్రసాద్ రెడ్డి ప్రచారం చేస్తున్న దృశ్యం

## అక్రమ లేఅవుట్లపై చర్యలు

మాకవరపాలెం : అక్రమంగా లేఅవుట్లు వేస్తే చర్యలు తీసుకుంటామని ఈవోపిఆర్‌డి సీతామహాలక్ష్మీ హెచ్చరించారు. మండలంలోని తామరం రెవెన్యూ పరిధిలోని టీచర్స్ కాలనీ సమీపంలో ఇటీవల లేఅవుట్ల వేశారు. దీనికి ఎలాంటి అనుమతులు లేనట్టు గుర్తించిన పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈవోపిఆర్‌డి ఆదేశాల మేరకు బోర్డు ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి బాలదొర తెలిపారు.

## 84వ వార్డులో యశోద ప్రచారానికి విశేష స్పందన



అనకాపల్లి : 84 వ వార్డు వైసీపీ కార్పోరేటర్ అభ్యర్థి యశోధ ప్రచారానికి విశేష స్పందన లభించింది. వార్డు పరిధిలోని చేపల బజార్, కుంచా వారి వీధి, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో గురువారం కార్పొరేటర్ అభ్యర్థి పలకా యశోద, వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, ప్రచారం నిర్వహించారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగా లన్నా, మహిళలకు ఆదరణ, చేయూత వంటి పథకాలు ప్రజలకు నేరుగా అందాలన్నా వైసిపి గెలుపు అవసరమన్నారు. కార్యక్రమంలో ఏడువాకల నారాయణరావు, వామాల చంద్ర శేఖర్, 84వ వార్డు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షకులనే గ్రేటర్ పాలకులుగా అవకాశం ఇవ్వండి

### - సీఆర్పీఎఫ్ ఆధ్వర్యాన బాలల వినూత్న ర్యాలీ



విశాఖపట్నం : ప్రతీ ఐదేళ్లకోమారు జరిగే గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బాలల హక్కుల పరిరక్షణకు,వారి సంక్షేమానికి నిర్విరామంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముందుకొచ్చి హామీ ఇచ్చే వ్యక్తులనే కార్పొరేటర్లుగా గెలిపించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్)విశాఖ శాఖ వినూత్నంగా విద్యార్థులతో ర్యాలీ చేపట్టింది. గురువారం ఎంవిపి కోలనీ బీచ్ రోడ్ లో గల ప్రభుత్వ మత్స్యకార ఎలిమెంటరీ పాఠశాల నుండి "అమ్మ నాన్న కుటుంబ సభ్యులు బాలల హక్కులు సంక్షేమం కాంక్షించే వారినే విజ్ఞతతో మహా నగర పాలికలుగా ఎన్ను కోండి"నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీని పాఠశాల విద్యార్థులు జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎంవిపి బీచ్ రోడ్,వాసవానిపాలెం,జాలరి ఎండాడ,శివ గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఈ ర్యాలీకి అధ్యక్షత వహించిన సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని వ్యవస్థలకు చెందిన పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో ఆటస్థలాలు లేక పిల్లలు మానసిక శారీరక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు,వీటిని అధిగమించే విధంగా ఆటస్థలాలు ఏర్పాటు చేస్తామని ప్రణాళికా యుతంగా వ్యవహరించే వారికే బాలల తల్లిదండ్రులు ఓట్లు వేసేలా అడుగులు వేయాలన్నారు,జనాభా దామాషా,పిల్లల సంఖ్యకు అనుగుణంగా నూతన పాఠశాలలు నెలకొల్పే విధంగా సహకరిస్తామని శత శాతం హామీ పొందేలా అభ్యర్థుల నుండి రాత పూర్వక హామీ తీసుకోవాలని కోరారు,బాలల సమస్యలు,ఇతర ఇబ్బందులు పూర్తి స్థాయి చర్చకు పరిష్కారానికి ప్రతీ నెలా ప్రత్యేక కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం పై ఒత్తిడి తెచ్చేలా కార్పొరేటర్ అభ్యర్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే నగరం మొత్తంమీద అంగన్వాడి కేంద్రాలకు జీవీఎంసీ స్థలాల్లో సొంత భవనాలు నిర్మించి ఇస్తామని అలాగే మరిన్ని బాలల హక్కులు పరిరక్షణ, భవిష్యత్, సంక్షేమంతో ముడిపడి ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తల్లిదండ్రులు హామీని పొందాలన్నారు, మునిసిపల్ కౌన్సిల్ ద్వారా ఎవరైతే ఒత్తిడి తీసుకొస్తామని పూర్తి హామీ ఇచ్చిన వారినే ఐదేళ్ల నగర పాలికలుగా ఎంపికకు విజ్ఞతతో తల్లిదండ్రులు, మొత్తం సమాజం మొగ్గు చూపాలని కోరారు. తాయిలాలుకు, బహుమతులకు ఓట్లువేసి తమ జీవితాలను ఐదేళ్లు తాకట్టు పెట్టి మా జీవితాలు చీకటి మయం చేయొద్దని బాలలు చేసిన నినాదాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా సైకాలజీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ కె.జగ్గారావు, ఫోరం రూరల్ జిల్లా అధ్యక్షుడు బి.లవకుశ, కో.కన్వీనర్ జి.సత్యవతి, ప్రధాన కార్యదర్శి కె.ఎల్లయ్య, కార్యదర్శులు ఎం. చినతల్లి, పి.శేఖర్,ఎస్.కరుణాకర్, గురవారెడ్డి, డాక్టర్ టి.సురేంద్ర, సభ్యులు బి.ఎల్.రెడ్డి, ఉపాధ్యాయులు గాయత్రి, సుధ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AND DISTRICT REGISTRAR AT VISAKHAPATNAM**

**I.A.190/2020 in DISPUTE NO. 343/2017**

Between:
Samkshema Chits and Finance Pvt. Ltd ...Disputant
And:
Bylapudi. Govinda Rao and others ...Opponents

**NOTICE**

**To:**
**Opponent - 2.**
Bylapudi. Ramani, W/o.Bylapudi. Govinda Rao, Shop at Door No. 50-81-48/1, H.S.B. Books & Stationary, Seethammapeta, Main Road, Seethammapeta, Visakhapatnam-530016. Residing at Door No. 49-54-18/2, Balayya Sastry LayOut, Seethammadhara, Visakhapatnam-530013. Presently Residing at Sujathanagar, Pendurthy,Visakhapatnam-530051.

**Opponent-5 :** Bylapudi Bhavya, D/o.late B.Govinda Rao, H.S.B. Books & Stationary, Door No.50-81-48/1, Seethammapeta, Visakhapatnam-530013. Residing at Door No.49-54-18/2, Balayya Sastry Lay Out, Seethammadhara, Visakhapatnam-530016. Presently Residing at Sujathanagar, Pendurthy, Visakhapatnam-530051.

Please take notice that the above dispute filed by the disputant against you and other opponents for recovery of the amount of **Rs.5,75,179/-** due under a chit transaction, this dispute stands posted to **12-04-2021** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Honorable Deputy Registrar Of Chits/District Registrar at about **11:00 A.M.** failing which the matter will be decided ex-party in your absence.

**Hearing date: 12-04-2021**

(By order of the Honorable Deputy Registrar of Chits & District Registrar)

DEPUTY REGISTRAR OF CHITS / DISTRICT REGISTRAR AND ARBITRATOR VISAKHAPATNAM

Place : Visakhapatnam
Date : 02-03-2021

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AND DISTRICT REGISTRAR AT VISAKHAPATNAM**

**DISPUTE NO. 191/2020**

Between:
Samkshema Chits and Finance Pvt. Ltd ...Disputant
And:
Vadamodulu Krishna and others ...Opponents

**NOTICE**

**To:**
**Opponent - 2.**
Savalapurapu.Gopi Chandhan Ravi Kumar, S/o.S.Yerraiah, aged 42 years, Junior Engineer(D), Employee No. 10059614, Chief Mechanical Engineering Department, Traffic Manager Department, Visakhapatnam Port Trust, Visakhapatnam 530035. Residing at Door No.71-46-41, Malakapuram, Visakhapatnam-530011.

Please take notice that the above dispute filed by the disputant against you and other opponents for recovery of the amount of **Rs.2,76,088/-** due under a chit transaction, this dispute stands posted to **12-04-2021** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Honorable Deputy Registrar Of Chits/District Registrar at about **11:00 A.M.** failing which the matter will be decided ex-party in your absence.

**Hearing date: 12-04-2021**

(By order of the Honorable Deputy Registrar of Chits & District Registrar)

DEPUTY REGISTRAR OF CHITS / DISTRICT REGISTRAR AND ARBITRATOR VISAKHAPATNAM

Place : Visakhapatnam
Date : 02-03-2021

## ఘనంగా ఫార్మాసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాలు

### ముఖ్య అతిథిగా శివశంకర్ రెడ్డి హాజరు



పరవాడ : జాతీయ భద్రతా దినోత్సవం పురస్కరించుకొని, జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో ఉన్న ఎం ఏ ఎస్ ఆర్ ఎం ఆధ్వర్యంలో 50 వ జాతీయ భద్రతా వారోత్సవాలను గురువారం అంగరంఘ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్లు జెట్టి సుబ్బారావు, శివరాం ప్రసాద్,లు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు కంపెనీ యాజమాన్యాలకు, ఉద్యోగులకు, క్విజ్ పోటీలు మరియు భద్రత పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ భద్రతా యొక్క ప్రాముఖ్యతను ఉద్యోగులకు వివరించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీల యాజమాన్యాలు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి

# అభ్యర్థులు ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి

### ఆర్డీవో మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి ఎస్.మల్లిబాబు



పెద్దాపురం : ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి అభ్యర్థులు ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని ఆర్డీవో మరియు మునిసిపల్ ప్రత్యేక అధికారి ఎస్. మల్లి బాబు అన్నారు. ఎన్నికల కమిషన్అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 10 వ తేదీన జరగనున్న మునిసిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ఆర్డీవో మరియు మునిసిపల్ ప్రత్యేక అధికారి ఎస్.మల్లి బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం పెద్దాపురం పురపాలక సంఘం కార్యాలయంలో షేటిల్ కోర్టు పోటీలోఉన్న అభ్యర్థులు,రాజకీయ పార్టీ నాయకులతో యెర్పాటు చేసిన సమావేశంలో ఆయనపాల్గుణి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ శాంతియుతంగా జరగడానికి అందరూ సహకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని అన్నీ రాజకీయ పార్టీలను కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే కరోనా నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించడం, సానిటై జర్, భౌతిక దూరం, పాటించాలని సూచించారు. అదేవిధంగా డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అతిక్రమించినట్లయిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ అతిథి గృహాలు, పాఠశాలలు, దేవాలయాలు, మసీదులు, చర్చిలలో పార్టీ సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రచారానికి అవసరమైన మై కులు, వాహనాలకం, ఊరేగింపులకం, బహిరంగ సభల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని కోరారు. సిఐ జయకుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి దృష్టిలో ఉంచుకుని పోలీసులకు సహకరించాలని, పోలింగ్ సమయంలో ఓటర్లుకు పోలింగ్ బూత్ తెలియజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలను ప్రలోభాలకు గురికాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎస్.ఐ ఎ. బాలాజీ మరియు రాజకీయ ప్రతినిధులు బిజెపి నుండి సి. హెచ్ కృష్ణ, సీపీఎం నుండి డి. క్రాంతి, ఎన్.సూరిబాబు ,జనసేన నుండి టి. లక్ష్మణరావు, వై.యస్.ఆర్.సి.పి నుండి ఎం.వీరరాజు, కె.సుబ్రహ్మణ్యం కె.కామేశ్వరరావు, టీడీపీ నుండి జి. సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా

## ప్లాస్టిక్ నిషేదిద్ధాం - పర్యావరణాన్ని కాపాడుదాం అనే అంశం పై కరపత్రం ఆవిష్కరణ




పాడేరు : హుకుంపేట మండలం లో ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ప్లాస్టిక్ నిషేదిద్ధాం - పర్యావరణాన్ని కాపాడుదాం అనే అంశం పై కరపత్రాన్ని ఆవిష్కరించారు. గిరిజన 11 మండలాలలో సంతల లో మోసాలు అరికట్టేందుకు ఫుడ్ లైసెన్సులు మరియు ఐ డి కార్డులు జారీ చేశారు. గిరిజన 11 మండలాలలో వినియోగదారుల సంఘం నాయకులు కమిటీ మెంబర్లుగా నియమించి కల్తీలు అరికడతామని (సబ్ కలక్టర్) ఆర్డీఓ పాడేరు కె. లక్ష్మి శివ జ్యోతి చెప్పారు. వినియోగదారుల సంఘాలను అభినందించారు. ఈ సందర్భంగామాట్లాడుతూగిరిజనమండలాలలో చేస్తున్న సేవలను పి టీ జి లకు చేరాలని జిల్లా చైర్మన్ మత్రి సత్యనారాయణ గారిని కోరారు.

ఈ కార్యక్రమంలో పెదబయలు అధ్యక్షులు పాంగి శివ ప్రసాద్, కొయ్యూరు అధ్యక్షులు హల్డన్ ,పాడేరు అధ్యక్షులు నాని పాత్రుడు, ముంచిగపుట్ అధ్యక్షులు ప్రసాద్ , మహిళా అధ్యక్షులు రాజ్య లక్ష్మి ,కనక రత్నం హుకుం పేట అధ్యక్షులు కొర్ర బైరాగిమూర్తి సెక్రటరీ తమరంగి రామస్వామి ట్రెజరర్ జె.త్రినాథ్ కుమ్మరపుట్ తదితరులు పాల్గొన్నారు.

# నీలిమాకు అడగడుగున జన నీరాజనం



అనకాపల్లి : 80 వార్డు వైసీపీ కార్పోరేట్ అభ్యర్థి కొణతాల నీలిమా భాస్కర్కు వీలిన గ్రామాల్లో అడగడగునా జననీరాజనం పట్టారు. వార్డు పరిధిలో గల తాడి, తాడి కాలనీ, చినతాడి విలీన గ్రామాల్లో 80వ వార్డు వైసిపి అభ్యర్థిని కొణతాల నీలమ భాస్కర్ గడప, గడపకు పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు నీలిమ భాస్కర్లకు బ్రహ్మరధం పట్టారు. కరోనా కష్ట సమయంలో తమ గ్రామాలకు చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకుని నీరాజనాలు పలికారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తామని భరోసా నిచ్చారు.ఈ సందర్భంగా నీలిమ భాస్కర్ మాట్లాడుతూ తాను గెలిస్తే నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సాదక బాధలను పరస్పరం చర్చించుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విలీన గ్రామాల్లో తాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. అండగా నిలిచి ఓటేసిన వారందరికీ ఆదుకునే చర్యలు చేపడతానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొణతాల శ్రీనువాసరావు, కె.ఎమ్.నాయుడు, కాంద్రేగుల శ్రీరామ్, బంతిగోరు గోవింద్, శీలం నదియా, కోమటి సూరిబాబు, గొన్న వెంకటరమణ, శీలం సూరిబాబు, పితాని నీలకంఠరావు, గనిరెడ్డి కనకరాజు, ముమ్మన అప్పారావు, ముమ్మన సోమరాజు, జుత్తుకు రాము, గొలగాని గోవింద్, విల్లూరి సంతోష్ పాల్గొన్నారు.

# దివీస్ లో జాతీయ భద్రతవారోత్సవాలు



భీమునిపట్నం : విపత్తు నుండి నేర్చుకుం టూ సురక్షిత మైన భవిష్యత్ కోసం సిద్దంగా ఉద్దాం అనే నినాదం తో 50 వ జాతీయ భద్ర త వారో త్సవాలు స్థానిక దివీస్ లెబ్రెటరిస్ లో గురువారం ప్రారంభం అయ్యాయి ప్రమాదాల నివారణకు ప్రణాళికలను రూపొందిస్తునే జరిగిన ప్రమాదాల నివారణకు చేయవలసిన ప్రణాళి కలను రూపొందిస్తు నే జరిగిన ప్రమాదాల నుండి పాఠాలను నేర్చుకోవాలనీ దివీస్ డైరెక్టర్ మధుసూదన్ రావు అన్నారు.

అలాగే ప్రతీ కార్మికుడి కి ఉద్యోగికి ,కర్మాగారాల్లో భద్రత ప్రా ముఖ్యతను తెలియజేయ వలసిన అవసరం ఉందని విపత్తు సమయాల్లో సన్నదత పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండా లన్నారు. కర్మాగారం లోని ప్రతి విభాగంలో భద్రత కు సంబంధించి న అంశాలపై అవగాహన కలిగించేందుకు స్పాట్ మాక్ డ్రిల్ ను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీ లో ప్రదర్శించిన పలు సక టాలు అక్కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ వై ఎస్ కోటేశ్వర రావు ,ఎల్ వి రమణ, ఇ.రామకృష్ణ , ఎం.ఎస్ ఎన్.రావు, భద్రత విభాగం ఏజీఎం చంద్ర శేఖర్, పి. లక్షణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రకటించిన

# నేడు విశాఖ బంద్ ని విజయవంతం చేద్దాం

### - గంటా శ్రీనివాస రావు



విశాఖపట్నం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రకటించిన మార్చి 5, శుక్రవారం విశాఖ బంద్ ని విజయ వంతం చేద్దాం. రాజకీయాలకు అతీతంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు, ఎస్ సి, ఎస్ టీ, మరియు ఓబీసీ అసోసియేషన్స్ కలిపి తీసుకున్న ఈ నిర్ణయాన్ని గౌరవించాల్సిన అవసరం అన్ని రాజకీయ పార్టీల తో పాటు ప్రజా సంఘాల పై ఉంది. రేపటి మన భవిష్యత్ కోసం ప్రజలు, వ్యాపారులు, వాణిజ్య సంఘాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు అన్నీ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని దిగ్విజయం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరోసారి మన సంకల్పాన్ని, ఉద్దేశాన్ని, డిమాండ్ ని బలంగా వినిపిద్దామని అప్పీల్ చేస్తున్నాను. విశాఖ ఉక్కు 5 కోట్ల ఆంధ్రుల, 20 కోట్ల తెలుగు ప్రజల మనోభావాలు, రాజీ లేని పోరాటాలకు ప్రతీక. దయచేసి మా సెంటిమెంట్ ని ముట్టుకోవద్దు.1966 నుంచి దశాబ్దకాలం పాటు 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో తెలుగు ప్రజలు సుదీర్ఘ పోరాటం, 32మంది ప్రాణ త్యాగాలు, 64 గ్రామాల ప్రజలు ఇళ్ళు ఖాళీ, 22,000 ఎకరాల భూమిని త్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడు కునేందుకు ఎలాంటి పోరాటానికైనా సిద్ధమే. అందులో భాగంగానే దశాలవారీ పోరాటం లో భాగంగానే జరుగుతోన్న బంద్ ని విజయవంతం చేద్దాం.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ అందుతుంది

### - జేసీ సుమిత్కుమార్



శ్రీకాకుళం : ప్రతి ఒక్క బియ్యం కార్డుకు రేషన్ అందుతుందని జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఫిబ్రవరి నెల రేషన్ పంపిణీ కొద్దిగా ఆలస్యంగా ప్రారంభించడంతో దాదాపు 6 శాతం మంది విడిపించుకోలేకపోయారని, రేషన్ రాదని ఆందోళన చెందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని జెసి చెప్పారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ విడిపించుకోని అర్హులైన అందరికి అందుతుందని స్పష్టం చేసారు. రేషన్ సరుకుల పంపిణీపై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ వివరాలు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద ఫిబ్రవరి నెలకు ఇచ్చే రేషన్ పంపిణీ ఆలస్యంగా ప్రారంభం కావడంతో మార్చి గురు వారం నాటికి పంపిణీ కార్యక్రమం పూర్తి అవుతుందని అన్నారు. అయితే రేషన్ అందని వారికి మార్చి నెల రేషన్ తోపాటు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ రేషన్ ను మార్చి 10వ తేదీ లోగా విడిపించుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశం పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు వర్తిస్తుందని, పట్టణ ప్రాంతాలలో మార్చి 5 నుండి 10వ తేదీ వరకు, గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 6 నుండి 10వ తేదీ వరకు రేషన్ విడిపించకోవాలని సూచించారు. మార్చి నెల రేషన్ గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 6వ తేదీన ప్రారంభం అవుతుందని వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి నెల రేషన్ 1వ తేదీ నుండి ప్రారంభం అయిందని యధావిధిగా పంపిణీ జరుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే 27 శాతం పంపిణీ జరిగిందని చెప్పారు. బియ్యం కార్డును ఇపాస్ లో నమోదు చేసిన వెంటనే రేషన్ విడిపించని కార్డు దారుల వివరాలు వస్తా యని వారికి రెండు నెలల రేషన్ ను సింగిల్ అథెం టికేషన్ తో పంపిణీ చేస్తా మని అన్నారు. నెలల వారీగా తీసుకున్న వివ రాలు వేరు వేరుగా ప్రింటింగు అవుతాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో శుక్ర వారం ఎటువంటి పంపిణీ ఉండదని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రేషన్ పంపిణీ సాఫీగా జరుగుతోందని, ఎదురౌతున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఎక్కడా సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని జెసి వివరించారు. పట్టణ రేషన్ పంపిణీ వాహనదారులకు వేతనం జమ జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల వాహనాలకు రెండు, మూడు రోజుల్లో జమ అవుతుందని పేర్కొన్నారు.

# ఓక్రిడ్జ్ విద్యార్థులకు పతకాలు




భీమునిపట్నం : విశాఖ పట్టణం రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో విశాఖ ఓక్రిడ్జ్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు ఓక్రిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్ షైలా భమిడిపాటి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేడ్- 9కు చెందిన షనుతి యశోహరా వివిధ విభాగాలలో ఇన్లైన్ స్కేటింగ్ లో 3గోల్డ్, 2సిల్వర్ పతకాలు, గ్రేడ్ -4 కు చెందిన దిహెన్ సెన్నుతు రోలర్ స్కేటింగ్ లో 3 బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. దిహెన్ ఇప్పుడు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు చెప్పారు. క్రికెట్ కోచ్ ఎం.ఎస్ కవిత విశాఖ పట్టణం గర్వించే లా చేసారనీ అన్నారు.కాగా కోచ్ కవిత ను ఆంధ్ర మహిళా రంజీ ట్రోఫీ జట్టుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ బోర్డ్-బిసిసిఐ అసోసియేషన్ కోచ్ గా నియమించినట్లు చెప్పారు.రంజీ ట్రోఫీని గెలుచు కోవడంలో సహాయ పడడానికి ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఉమెన్ వండే జట్టుతో కలిసి జైపూర్ వెలుతున్నట్లు తెలిపారు. కోచ్ కవిత ను,విద్యార్థులకు నా అభినందనలనీ ప్రిన్సిపాల్ అన్నారు.

## జి.రాగంపేట లో సచివాలయం, నాడు-నేడు పనులు...

## మధ్యాహ్న భోజనాలు పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కీర్తి చేకూరి



పెద్దాపురం : సచివాలయంలో జరుగు స్పందన కార్యక్రమానికి మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సచివాలయ సిబ్బంది సచివాలయంలోనే ఉండాలని జాయింట్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం పెద్దాపురం మండలం జి. రాగంపేట సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. స్పందన కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది సచివాలయంలో హాజరుకాక పోవడం మాదృష్టికి వచ్చిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించిన అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సచివాలయంలో హాజరు కావాలని, దీనిపై మండలస్థాయి అధి కారులు పర్యవేక్షణ వుండాలని అన్నారు. గత డిసెంబర్ నుండి నేటి వరకు ఆర్జీలు బయట మీ-సేవలో పెరుగుతున్నాయని, సచివాలయంలో ఆర్జీలు తగ్గినవ ని దీనికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఏప్రిల్ నెల నుంచి సచివాలయ జీతాలు బయోమెట్రిక్ ద్వారా అనుసంధానం చేయడం జరుగుతుందని, దీనికో లాగిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ తనికీలోబయోమెట్రిక్ హాజరు జెసి పరిశీలించారు. హాజరుకాని సిబ్బంది వివరాలను సచివాలయ సెక్రటరీ అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో వచ్చిన అర్జీలు, పరిష్కరించిన అర్జీలు నమోదు చేసిన రిజిష్టరును పరిశీలించారు. కౌలురైతులు గ్రామంలో ఎంత మంది ఉన్నారని, కౌలురైతు రుణ అర్హత కార్డు ఎంత మంది పొంది ఉన్నారని వ్యవసాయ సహాయకుడును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ అప్పర్ ప్రైమర్ స్కూల్ నాడు-నేడు పనులు పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా పిల్లలుకు పెడుతున్న ఆహారాన్ని పరిశీలించి జాయింట్ కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు పెట్టిన భోజనాని భుజించారు. తదుపరి తరగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ కె.ఎం.వి ప్రసాద్, ఎంపీడీఓ కె.రమణారెడ్డి, తహసీల్దార్ బి.శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ఎం. సెలెక్టరాజు పిఓ పిఆర్డీ ఉమామహేశ్వరి,ఎంఇఓ టి. జోసఫ్, హెచ్.ఎం కెనడి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో సిపిఎం ఎన్నికల కార్యాలయం ప్రారంభం




పెద్దాపురం : మున్సిపల్ ఎన్నికల్లో 21 నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలపాల సూరిబాబు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ తరపున పోటీలో ఉన్నామని. పట్టణంలో 4 వార్డులో పోటీ చేస్తున్నామని తెలిపారు. ప్రజలకోసం పోరాడడం సిపిఎంకే సాధ్యమని అన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు నాడోమాట, నేడోమాట చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. సిపిఎం గెలుపు ప్రజల గెలుపని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మ్మెర్త రాజశేఖర్, బొట్టా సూరీడు, తణుకు సత్తిబాబు, దేవళ్ళ గోపాలం, జి సత్తిబాబు, ఎ.శ్రీను, పి. వినోద్, గంగరాజు, బాబ్జి, బాబురావు, ముంగర గోపి, గనేడి రామానాయుడు, సిరిపురపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వెలగపూడి ఆగడాలు ఇక చెల్లనివ్వం





అత్యధిక మెజార్టీ వైసీపీ కైవసం చేసుకుందన్నారు. అవినీతికి చిరునామా తెలుగుదేశం పార్టీ అని, విజయవాడలో కాపు నేత రంగాన్ని హత్య

చేసిన కేసులో జటో నిందితుడు అయిన వెలగపూడి రామకృష్ణబాబు విశాఖకు తలదాచుకోడానికి వచ్చి , ఇక్కడ శాసనసభ్యులుగా ఎన్నిక కావడం డురదృష్టకరమన్నారు. హత్య కేసులోని సాక్ష్యాలు తారుమారు చేసి, అక్రమంగా మద్యం వ్యాపారం చేసి, వెలగపూడి అక్రమ సంపాదనను కూడా పెట్టారని ఆరోపించారు. హత్యలు చేయడం వాటిని మాఫీ చేయడం వెలగపూడి రామకృష్ణ దినచర్యని, అటువంటి వ్యక్తిని ఏ విధంగా ఎమ్మెల్యే గా ఎన్నుకున్నారని ఆయన ప్రశ్నించారు. వెలగపూడి దగ్గర బ్రోకర్ గా పని చేస్తున్నా అమరేంద్ర టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ప్రజల మనిషి అయినా వంశీకృష్ణ శ్రీనివాస్ ని గెలిపించి అతనిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

సమస్యల పరిష్కారానికి హామీ గత దశాబ్దాలుగా ఆంధ్ర యూనివర్సిటీ లో డైల్ వేజ్ గా పనిచేస్తున్న వారిని, టైం స్కేల్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా మార్చడానికి ఏయూ వైస్

ఛాన్సలర్ లేదా ముఖ్యమంత్రి జగన్ తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిన్న వాల్తేర్ యాదవ సంక్షేమ సంఘానికి చెందిన సామాజిక భవనాన్ని అభివృద్ధి చేయడం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు

చేయడం, ప్రభుత్వ స్థలం ఉంటే ఒడిసా

బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ కట్టిస్తామని తెలిపారు. ఎయూ క్వార్టర్స్ లో గల కుటుంబాలకు మంచి నీరు అందేలా, నేతాజీ వీధిలోని ఇళ్ల సమస్యల పరిష్కారం, రజకులు ఉంటున్న ఇళ్ళకు ఇళ్ల పట్టాలు వచ్చేలా చూడడం,

దోబీ కాన నిర్మించడం, గోపులకు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గోశాల ఏర్పాటు, వంటి సమస్యలను లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కుల మత రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులకు పథకాలను అందించిన ఘనత ముఖ్యపులత్రి జగన్మోహన్రెడ్డి దేసని జిల్లా ఇన్చార్జి మంత్రి కన్నబాబు తెలిపారు. వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ నగర మేయర్ గా వైసిపి అభ్యర్థిని ఎన్నుకొని, దానిని కానుకగా ముఖ్యకుంత్రి జగన్ కు అందజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, వైసిపి నాయకులు అక్కరమాని విజయనిర్మల, మాజీ ఎమ్మెల్యే విజయ్ కుపూర్, యాదవ కార్మిక శాఖ డైరెక్టర్లు డాక్టర్ జీ రవి కుమార్ యాడవ్, పి రామకృష్ణ, ఏయూ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ నక్క గిరి, అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.





## ఎన్నికల వేళ ప్రజలు
# పోలీసులకు సహకరించాలి



విశాఖపట్నం : ఎన్నికల వేళ ప్రజలు పోలీసు లకు సహకారించాలని వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి శ్రీపాదరావు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిధి ఐ.టి.ఐ కూడలి పరిశర ప్రాంతల్లో గురువారం సాయంత్రం "రూట్ మార్చ్" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఎన్నికల సమయంలో ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి సారించామని ఎటువంటి అల్లర్లకు పాల్పడిన కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రశాంత ఎన్నికలకు పోలీసు లకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కంచరపాలెం సి.ఐ కృష్ణరావు, ఎస్ఐ లోకేష్, అప్పల నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## *49 వార్డు బర్మా కోలనిలో కార్యకర్తలుతో సమావేశం*



మురళీనగర్ : జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49 వార్డు బర్మా కోలనిలో కార్యకర్తలుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ,రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ,49 వార్డు అభ్యర్థి అల్లు శంకరావు,సీనియర్ నాయకులు రాజు, నాయుడు,గువ్వల చంద్రశేఖర్, వి.శివప్రసాద్,ఐ. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## నేటి ఏపీ బంద్‌కు ప్రభుత్వం సంఘీభావం'

అమరాతి: తెలుగువాళ్ల పోరాట ఫలితమే విశాఖ ఉక్కు అని ఏపీ రవాణా శాఖ మంత్రి పేర్నినాని అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రజల ఆస్తిగానే ఉంచాలన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని సూచించారు. దీనిలో భాగంగా రేపటి (శుక్రవారం) ఏపీ బంద్‌కు ప్రభుత్వం సంఘీభావం తెలుపుతోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే రేపు మధ్యాహ్నం ఒంటిగంట వరకు




ఆర్టీసీ బస్సులు నిలిపివేస్తామని పేర్కొన్నారు. ఒంటిగంట తర్వాత కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తారని మంత్రి పేర్ని నాని తెలిపారు. శుక్రవారం చేపట్టబోయే రాష్ట్ర బంద్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను గురువారం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అఖిల పక్షాలు, కార్మిక సంఘాలు చేపడుతున్న రాష్ట్ర బంద్‌కు ఉద్యోగులు, వర్తక వ్యాపార వాణిజ్య సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు మద్దతు ప్రకటించలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయనున్నట్లు ప్రకటించటం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

# ఏపీ పై బీజేపీ చిన్నచూపు చూస్తోంది

## - రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసిరెడ్డి




విశాఖపట్నం : ఆకారణమైన కక్షతో బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంపై చిన్నచూపుచూస్తోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు.గురువారం విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియం సమావేశంలో అయన మాట్లాడుతూ విభజన హామీల్లో ప్రధానమైన ప్రత్యేక హెూదా అటకెక్కించారని,ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకైన ఆంధ్రాబ్యాంక్ ను సైతం మంటకలిపారని ఆవేదన వ్యక్తం చేసారు.నరేంద్ర మోడీ వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కి భగవంతుడ్ని కూడా మోసంచేశారని దుయ్యబట్టారు.బీజేపీ నేతలు ముగిసిన అధ్యాయమని ప్రకటిస్తుంటే బీజేపీ తోక పార్టీలు మాత్రం ప్రజలనుమభ్యపెట్టేవిధంగా నాటకాలాడు తున్నాయన్నారు.ఉత్తరాంధ్రలోని మూడుజిల్లాలకు,రాయలసీమలోని నాలుగు జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ప్రకారం 24,350 కోట్ల ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంలో స్పష్టంగా ప్రకటిస్తే ఇప్పటివరకు కేవలం 1050 కోట్లు మాత్రమే వచ్చాయన్నారు.పోలవరం నత్తనడక నడుస్తోందన్నారు.రైల్వే జోన్,మెట్రో రైల్వే ,విశాఖపట్నం చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఊసే ఎత్తడంలేదని మండిపడ్డారు.1971 లో కాంగ్రెస్ ప్రధాని ఇందిరాగాంధీ శంకుస్థాపన చేసిన విశాఖ ఉక్కును నష్టాల బూచి చూపించి కొరియన్ కంపెనీ కు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు.వోకల్ ఫర్ లోకల్,ఆత్మనిర్భర్ వంటి నినాదాలతో హెూరెత్తించే బీజేపీ నేతలకు నవరత్నాలలో ముఖ్యమైన విశాఖ ఉక్కును ప్రవేటీకరణ చెయ్యడమే ఆత్మనిర్భరా అని ఘాటుగా ప్రశ్నించారు.కొండనాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిందన్న చందాన వేల కోట్ల నష్టాన్ని భూతద్దంలో చూపించి లక్షల కోట్లా విలువైన భూములను కొట్టేసేందుకు ప్లాన్ వేశారన్నారు.కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు జోలికి రాకుండా ఉంటె త్వరలోనే లాభాల బాటలో పయనిస్తుందని,జీ ఎస్ టీ నుంచి రెండేళ్లు స్టీల్ ప్లాంట్ కు మినహాయింపు ఇచ్చినా నష్టాల నుంచి గట్టెక్కుతుందన్నారు.ఇక పెట్రోల్,డీజిల్ ధరలు వందకు చేరువయ్యాయన్నారు.గ్యాస్ పై దాపపు రెండువందల పెంచి సామాన్యుని నడ్డి విరగ్గొడుతున్నారని విమర్శించారు.పెట్రో ఉత్పతులపై సెంట్రల్ ఎక్సయిజ్ డ్యూటీ తగ్గిస్తే లీటరుకు దాదాపు ఇరవైఐదురూపాయలు తగ్గుతుందన్నారు. ఇక రాష్ట్రంలో ప్రాతీయ పార్టీలన్నీ బీజేపీ తోకపార్టీలేనన్నారు.బి అనే బాబు అని,జె అంటే జగన్ అని,పీ అంటే పవన్ అన్నారు.రాష్ట్రంలో కయ్యం,కేంద్రంలో వియ్యం అనేది ఈ పార్టీల సిద్ధాంతమన్నారు.టీడీపీ దద్దమ్మ పార్టీ అని,వైసీపీది రాష్ట్రంలో కుస్తీ,హస్తినలో దోస్తీ అని,జనసేనలో జనం ఉండరు సేన లేదన్నారు.జగన్ ను గెలిపిస్తే రాష్ట్రం రావణకాష్టమవుతుందని ముందే చెప్పానని,తాను చెప్పిందే ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతోందన్నారు.

రాష్ట్రంలో ధన,మాన,ప్రాణానికి రక్షణ లేదన్నారు.కాంగ్రెస్ పాలనలో మాత్రమే ప్రజలు సుఖంగా,ధైర్యంగా జీవించారన్నారు.ఇసుకపట్నాన్ని విశాఖ పట్నం గా రూపాంతరం చెందింది కాంగ్రెస్ పాలనలోనే అన్నవిషయాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు.ఇప్పటికైనా ప్రజలు విజ్ఞతతో అలోచించి జీవీఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు.సమావేశం ఆద్యంతం తులసిరెడ్డి తనదైన శైలిలో సామెతలు,పిట్టకథలతో రక్తి కట్టించారు.విశాఖ ఉక్కు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం చేపట్టే బందుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ కు,ప్రజల మధ్య తల్లీ బిడ్డల సంబంధమని,ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరుగుతోందని రాజకీయ సమీకరణాలన్నీ కలిసివస్తే జీవీఎంసీ మేయర్ పీఠం కాంగ్రెస్ దక్కించుకున్నా ఆశ్చర్యం లేదన్నారు.

వార్డుల్లో ప్రచారానికి ప్రజలనుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు.స్టార్ కంపైనర్ విశాఖలో ప్రచారానికి వచ్చి పలు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి తులసి రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి,వజ్జిపర్తి శ్రీనివాసరావు, సోదదాసు సుధాకర్,సింకా తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. జగన్మోహనరెడ్డిని స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు తనయుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మరియు కుటుంబసభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎం ద్రోణంరాజు కుటుంబ యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.**

# గీతం 'స్మార్ట్ ఐడియాథాన్-2021'

విశాఖపట్నం : యువతలో ముఖ్యంగా విద్యార్థులలో, ఉద్యోగస్తులు, సాధారణ ప్రజలలో నూతన ఆలోచనలను ప్రోత్సహించి ఆవిష్కరణల దిశగా మార్గదర్శకం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి), గీతం ఇ-క్లబ్ సంయుక్తంగా జాతీయ స్థాయిలో "స్మార్ట్ ఐడియాథాన్-2021" పోటీ నిర్వహిస్తున్నాయని గీతం విడిసి డైరక్టర్ లెబెన్ జాన్సన్ తెలిపారు. సాంకేతిక రంగంలోనే కాక ఏ రంగానికి చెందిన నూతన ఆలోచనలను అయినా ఈ పోటీలో పాల్గొనే వారు 'స్మార్ట్ ఐడియాథాన్ -2021' ద్వారా తెలియజేయవచ్చునన్నారు. గీతం విద్యార్థులే కాక ఎవరైనా ఈ పోటీలలో పాల్గొన వచ్చునన్నారు. నూతన ఆలోచనలలో ఉత్తమమైనవి ఎంపిక చేసి వాటికి ప్రొత్సాహకాలను అందిస్తామని తెలిపారు. నూతన ఆలోచనలను వాణిజ్యపరంగా ఏ విధంగా మలచుకోవచ్చు అనే అంశంపై గీతం వి.డి.సి. నిపుణుల బృందం అవగాహన కల్పిస్తుందని తెలిపారు. మార్చి 8వ తేదీ నుంచి 28వ తేదీలోగా ఆసక్తి గల వారు తమ వివరాలను htp:vdc.gitam.edu/smartidea అనే వెబ్ లింక్ ద్వారా నమోదు చేసుకోవలసిందిగా సూచించారు.

# సీఎం జగన్ జనరంజక పాలనకే ఓటు వేయండి

- పూలే,అంబేద్కర్ ఆశయ సాధన కోసం జగన్ శ్రమిస్తున్నారు - దళిత పక్షపాతి జగన్.. 47వ వార్డులో దళిత ఐక్యత చాటాలి
- టిడిపి నుండి వందల సంఖ్యలో వైకాపాలో చేరిక
- వార్డు వైకాపా అభ్యర్థి కంటిపాము కామేశ్వరి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు, చొక్కాకుల వెంకట్రావు








కంచరపాలెం (విశాఖ నార్త్): రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నగర ప్రజలు అంతా మంచి మనసుతో దీవించాలని రాష్ట్రంలో సీఎం జగన్ జనరంజక పాలన కే ఓటు వేయండి అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పిలుపునిచ్చారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం 47 వార్డు లో వైస్సార్సీపీ అభ్యర్థిని కంటిపాము కామేశ్వరి కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాబూరావు హాజరయ్యారు. ఈ వారం నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన సీదాటి దమయంతి, పెద్దాడ బంగారమ్మ, ఆశాజ్యోతి ,లక్ష్మణరావు లతో పాటు సుమారు 100 మంది మహిళా నాయకులు వైస్సార్సీపీ లో చేరారు . చేరినవారికి పాయకరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు గొల్ల బాబురావు , వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు వారికి కండువాలు కప్పి వైస్సార్సీపీ లోకి ఆహ్వానం పలికారు .మీ మందరం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై ఈ పార్టీలో చేరామన్నారు. అనంతరం వార్డులో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతు సీఎం జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. దళిత జాతి విప్లవాలైనా పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. దళిత పక్షపాతి గా పేరుగాంచిన జగన్ 47 వ వార్డు లో సోదరి కంటిపాము కామేశ్వరి కి కార్పొరేటర్ అభ్యర్థి గా టికెట్ కేటాయించడంపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మనందరం సోదరి కామేశ్వరుని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు మాట్లాడుతూ 47 వ వార్డు ప్రాంతంలోని ఉన్న అన్ని గ్రామాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట లని ఈ ప్రాంతంలో ఉన్న

కొరుబిల్లి కుటుంబీకులు స్థానికులు అని ఈ ప్రాంతంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, హుదూద్, కరోనా సమయంలో తమ వంతుగా ప్రజలకు తమ సేవలను అందించారని అటువంటి కొరుబిల్లి కుటుంబ సభ్యులైన కంటిపాము కామేశ్వరికి తమ అమూల్యమైన ఓటు ముద్దను ఫ్యాన్ గుర్తు పై వేసి కార్పొరేటర్ గా గెలిపించుకొవాలని చొక్కాకుల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

మజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు , వార్డు పరిశీలకులు రవికుమర్, వసంతాల అప్పారావు , కొరబిల్లి విజయకుమార్ , రాఘవులు, జగజీవనరావు , వైస్సార్సీపీ నాయకులు , మహిళల పాల్గొన్నారు . తదనంతరం పిట్టవానిపాలెంలో ప్రచారం చేసారు

## వైసీపీ తోనే అని వర్గాల వారికి లబ్ధి

### కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్



విశాఖపట్నం : వైసీపీ తోనే అని వర్గాల వారికి లబ్ధి చేకూరుతున్నదని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ పేర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 50 వ వార్డు పరిథి మాధవధార , మురళీ నగర్ తదితర ప్రాంతల్లో వైసీపీ 50 వ వార్డు కొర్పొరేటర్ అభ్యర్థి వావిల పల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో ఆయన పాల్గున్నారు . ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ వైసీపీ అదికారం చేపట్టిన రోజుల వ్యవథి లోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనునిత్యం ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతూ నేరుగా ప్రజలకు చేరే విధంగా వాలంటీర్ గా వస్తున్న కూడా తీసుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనునిత్యం ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతూ నేరుగా ప్రజలకు చేరే విధంగా వాలంటీర్ గా వస్తున్న కూడా తీసుకు వచ్చిందని ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న మొట్టమొదటి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు

## వైసీపీ అభ్యర్థిని గెలిపించి వార్డు అభివృద్ధికి సహకరించండి

**- సిడగంపేట ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మంత్రి అవంతీ, భీమిలి ఎలక్షన్ ఇంఛార్జి బాలరాజు**



సింహాచలం: 98 వ వార్డు సిడగంపేటలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార సభలో భీమిలి ఎమ్మెల్యే మంత్రి అవంతీ శ్రీనివాస్ మరియు భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి పి.బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గ్రామానికి నాకు ఎంతో అనుబంధం ఉందని తను గతంలో ఈ వార్డు లో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు అంతేకాకుండా ముఖ్యమంత్రి చేపట్టిన వివిధ పథకాలు గురించి వివరించారు పంచగ్రామల భుసమస్య తన హయాంలోనే పరిష్కరిస్తామని కనుక మీ వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే వైసీపీ బలపర్చిన అభ్యర్థి యెర్ర వరంబాబు ను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 98 వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, కర్రి సత్తిబాబు, లంక సత్తిబాబు, దాసరి కనకరాజు, గంట్ల కిరణ్, కర్రి స్వామి, ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## 6 లో ప్రియాంకకు పెరుగుతున్న ప్రజాదరణ



మధురవాడ : రోజు రోజు కు వైసీపీ కి ఆదరణ పెరుగుతుందని మరోసారి డాక్టర్ లక్ష్మి ప్రియాంక ప్రచారం తో స్పష్టమౌతుంది. గురువారం 6 వ వార్డులో తన ప్రచారాన్ని పిఎం పాలెం లాస్ట్ బస్టాప్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా ఘన విజయం సాధించనుందని దాదాపు ఖాయమైం దని అన్నారు.

వార్డ్ లోని సమస్యలు సత్వర పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరకి అందుతున్నాయన్నారు. గత టీడీపీ హయాంలో అంతా దోపిడీయేనని, జన్మభూమి కమిటీల పేరుతో సొంతవాళ్లకే పథకాలు కట్టాబెట్టారని మండిపడ్డారు. అభివృద్ధిని పూర్తి నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేషన్ చైర్మన్ పిళ్ళ సుజాత, వార్డు అద్యక్షుడు బొట్ట అప్పలరాజు, పిళ్ళ రమణ, గ్రామస్థులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు



*14వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి కతారి అనిల్ కుమార్ రాజుకి తోడుగా మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు బిఎస్ లేఅవుట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు ప్రతి ఒక్కరితో మమేకమవుతూ ఫ్యాను గుర్తు పై ఓటు వేసి మన 14వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కటూరి అనిల్ కుమార్ రాజు ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.*



## 26వవార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కె.కె.రాజు



విశాఖపట్నం : జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిసి కార్పొరేషన్ అయ్యారక డైరెక్టర్ పాండవ భారతి శ్రీను ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం 26 వార్డు లో రామకృష్ణనగర్ తదితర ప్రాంతంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ ను పరిపాలన రాజధాని గా చేసి ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ జీవీఎంసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అకండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 26వార్డు అభ్యర్థిని పీలా వెంకటలక్ష్మి, శ్యామల,రవిబాబు,అమ్మాజీ, 26వార్డు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### 14వ వార్డులో వైకాపా అభ్యర్థి


## అనిల్‌కుమార్ రాజుకు మద్దతు గా ప్రచారం

### - మాజీ ఎమ్ఎల్‌సి సూర్యనారాయణరాజు



సీతమ్మధార : 14వ వార్డు వైస్సార్ సి పి కార్పొరేటర్ అభ్యర్థి కటారి అనిల్ కుమార్ రాజు గెలుపు కొరకు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనమండలి సభ్యులు సూర్యనా రాయ ణరాజు ప్రచారం నిర్వహించారు.. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అనిల్ కుమార్ రాజుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్దించారు. ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలనను దృష్టిలో ఉంచుకొని ప్రేమతో ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బుచ్చిరాజు, కిరణ్ రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 24వవార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కె.కె రాజు



మద్దిలపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 24వార్డు అభ్యర్థిని సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ నగర్ తదితర ప్రాంతంలో ఎన్నికల ప్రచారం జరిగింది.ఈ ప్రచారంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ద్యేయంగా మన ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చటమే కాకుండా మరెన్నో కొత్త పథకాలు రూపకల్పన చేసి ప్రజాభిమానాన్ని చురగొన్నారని అన్నారు.ఈ జీవీఎంసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అకండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మ,24వార్డు నాయకులు, పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com